# పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)

MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

| | |
|---|---|
| నుండి | వరుకు |
| శ్రీ.పి.చిన్న తాతయ్య, | అన్ని జిల్లాల పధక సంచలకులకు & జి.వి.యం.సి, |
| మిషన్ డైరెక్టర్, | పధక అధికారి వి.యం.సి. |
| ఎ.పి.మెప్మా, | |
| గుంటూరు. | |

**సర్క్యులర్ నెంబర్ : 477/ CBS/ 2016-17/ D2, Dated:-21-12-2016.**

విషయం:- మెప్మా – సామజిక భద్రతా విభాగం – అన్న అభయ హస్తం పధకము మరియు చంద్రన్న భీమ పధకములో 2016-17 సంవత్సరానికి స్కాలర్ షిప్స్ కొరకు స్టడీ సర్టిఫికెట్స్ సెర్ప్, విజయవాడ వారికి పంపిచుట – గురించి.

******

చంద్రన్న భీమ పధకం మరియు అభయ హస్తం పధకంలో నమోదయిన సభ్యుల పిల్లలు 2016-17 విద్య సంవత్సరములో 9 వ తరగతి, 10 వ తరగతి, ఇంటర్మీడియట్ మరియు ఐ.టి.ఐ. చదువు చున్నట్లయితే వారికీ శిక్షా సహాయోగ యోజన క్రింద ఎల్. ఐ.సి. వారు ఉపకార వేతనము మంజూరు చేయుదురు.

రాష్ట ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన విద్యా సంస్థలలో 2016-17 విద్యా సంవత్సరములో 9 వ తరగతి, 10 వ తరగతి, ఇంటర్మీడియట్ మరియు ఐ.టి.ఐ. చదువు చున్న విద్యార్థుల వివరాలు సంభందిత ప్రభుత్వ శాఖల ద్వారా సేకరించుట జరిగినది. విద్యార్ధుల అధార్ నెంబర్ ఆధారముగా కుటుంబము యొక్క రేషన్ కార్డు మరియు ఆ రేషన్ కార్డ్ లోని వివరాలు ఆధారముగా తల్లి/ తండ్రుల ఆధార్ నెంబర్ కూడా సేకరించటము జరిగుతుంది.

చంద్రన్న భీమ పధకం మరియు అభయ హస్తం పధకంలో నమోదయిన సభ్యుల పిల్లలు రాష్ట్ర పరిదిలోని విద్య సంస్థలలో కాకుండా ఇతర రాష్ట్రాలలోని విద్య సంస్థలలో 9 వ తరగతి, 10 వ తరగతి, ఇంటర్మీడియట్ మరియు ఐ.టి.ఐ. చదువు చున్నట్లయితే అట్టి విద్యార్ధులకు ఉపకార వేతనము మంజరు కొరకు విద్యార్ధి నుండి దారఖాస్తులు సేకరించి వివరాలు చంద్రన్న భీమ వెబ్ పోర్టల్ నందు అప్లోడ్ చేయవలసి వున్నది. దారఖాస్తుతో పాటుగా విద్యార్ధి స్టడీ సెర్టిఫికేట్, విద్యార్ధి అధార్ కార్డు ఫోటో కాపి మరియు విద్యార్ధి బ్యాంకు ఎకౌంటు ఖాతా పాస్ పుస్తకము మొదటి పేజి ఫోటో కాపీని సేకరించవలెను.

పథక సంచాలకులు, మెప్మా మరియు ప్రాజెక్ట్ అధికారి, వి.యమ్.సి లకు సూచించునది ఏమనగా పైన తెలిపిన మేరకు చంద్రన్న బీమ పథకములో నమోదయిన సభ్యుల పిల్లలు ఇతర రాష్ట్రాలలోని విద్యా సంస్థలలో 9 వ తరగతి, 10 వ తరగతి, ఇంటర్మీడియట్ మరియు ఐ.టి.ఐ. చదువు చునట్లయితే అట్టి విద్యార్థులు నుండి దరఖాస్తులు సేకరించి తేది 25-12-2016 లోపుగా చంద్రన్న బీమ యోజన వెబ్ నందు డేటా ఎంట్రీ పూర్తి చేయవలెను. డేటా ఎంట్రీ చేసిన విద్యార్థుల దరఖాస్తులు మరియు స్టడీ సర్టిఫికెట్ లను జిల్లా సమఖ్య కాల్ సెంటర్ ద్వార సెర్ప్ కార్యాలయమునకు పంపించవలెను.

In Charge(SS) 21/12/16

మిషన్ డైరెక్టర్ తరుపున

అందరు సి.ఓ., టి.మ్.సి., టి.పి.అర్.ఓ లకు తగు చర్యలు నిమిత్తం,